

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం

26 జులై 2025 పేజీలు : 08


బాబు బ్రాండ్‌తో రాష్ట్రానికి..

# పెట్టుబడులు

రూ.లక్ష కోట్ల పెట్టుబడులే లక్ష్యం..

'సుపరిపాలనలో తొలి అడుగు'లో మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :**

ప్రశాంతతకు మారుపేరైన తెలుగు రాష్ట్రాలలో విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ కంకణం కట్టుకుందని గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండల కేంద్రంలోని వింజమూరు పట్టణం యాదవ్ బజార్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మంత్రికి ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు గజ మాలతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని మంత్రి కొలుసు పార్థసారథిని సత్కరించారు. అనంతం యాదవ బజార్‌లో ప్రతి గడపకు వెళ్లి వారితో సన్నిహితంగా మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా.. లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం, తదితర పథకాల గురించి క్లుప్తంగా వివరించారు. వారి వద్ద నుండి సమాధానాన్ని రాబట్టారు. మహిళలు, వృద్ధులు, పెద్దలందరూ

-మిగతా 6లో









www.suryaa.com

మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని

# నిలబెట్టుకుంటున్నాం

మంత్రి కొలుసు పార్థసారథి




వివరాలు 8లో

# పాలకులకు హామీలు గుర్తు చేయాలా ?

## ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కాకాణి పూజిత

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :**




పాలకులకు ఎన్నికల హామీలు అమలు చేయాలని ప్రజలు గుర్తు చేయాలా.. అంటూ మాజీ మంత్రి, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత ప్రశ్నించారు. శుక్రవారం ఆమె ముత్తుకూరుకు వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి కార్యకర్తల సమక్షంలో వారి చేతుల మీదుగా క్యూఆర్ కోడ్ ప్రారంభించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆమెకు పార్టీ నాయకత్వం ఘనంగా స్వాగతం పలికింది. ఈ కార్యక్రమం గురించి స్క్రీన్ ద్వారా వివరిస్తూ తదుపరి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు ఎక్కడ నెరవేర్చారన్నారు. ఒక్క హామీనైనా నెరవేర్చారా.. అంటూ ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రజలకు ఎంతో నష్టాన్ని తీసుకొచ్చారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని, పోరాటాలు చేస్తూ ఉంటుందని, వెనక్కి తగ్గే సమస్య లేదన్నారు. హామీలు గుర్తు

-మిగతా 2లో

# 22ఏ నుంచి పార్లపల్లి భూములకు విముక్తి





**సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి**

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** గత పాలకులు, అధికారుల తప్పిదం కారణంగా నిషేధిత భూముల జాబితాలో చేర్చిన 760 ఎకరాలు పార్లపల్లి భూములకు విముక్తి కల్పించినట్లు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పార్లపల్లిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో పట్టా భూములను 22ఏలో చేర్చారని, అందువల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారాని ఆవేదన వ్యక్తం చేశారు. మండలం లోని పార్లపలి, మర్రిపల్లి భూములను నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించడం జరిగిందన్నారు. అలాగే వెలికంటిపాలెం భూములను కూడా 22ఏ నుంచి తొలగించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయడం జరుగుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం సమపాళ్ళలో అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకునే ఇరిగేషన్ అధికారులు గత పాలనలో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారన్నారు. రైతులకు అవసరమైన నీటి పారుదల కాలువలను కూటమి పాలనలో రైతుల భాగస్వామ్యంతో అభివృద్ధి చేశామన్నారు. తాను ఓడినా పొదలకూరు సమగ్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశానన్నారు.

**పార్లపల్లిలో వైసీపీకి గట్టి షాక్.. 40 కుటుంబాలు టీడీపీలో చేరిక..**

మండలంలోని పార్లపల్లి పంచాయతీలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గాలి పెద పెంచలయ్యతోపాటు 40 కుటుంబాల వారు సోమిరెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ హవాలో కూడా పార్లపల్లి టీడీపీకి అండగా నిలిచిందన్నారు. ప్రస్తుతం కొత్తగా పార్టీలో చేరిన వారిని పాత వారితో కలుపుకొని గ్రామ అభివృద్ధి కోసం పని చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంపులూరు అరుణ, టీడీపీ నాయకులు కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, అక్కెమ్ సుధాకర్ రెడ్డి, బోగోలు భాస్కర్ రెడ్డి, కలిచేటి ప్రభాకర్ రెడ్డి, కడివేటి హరికృష్ణ, టీడీపీ మహిళ మండల అధ్యక్షురాలు ఆదాల సుగుణ, పార్లపల్లి సర్పంచ్ గూడూరు ప్రసన్న, ఉపసర్పంచ్ అన్నలూరు చెన్నకృష్ణమ నాయుడు, మాజీ సర్పంచ్ గూడూరు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల కడుపు కొట్టే విధానాలు మానుకోవాలి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థలో కార్మికుల పనిని కాంట్రాక్టర్లకు అప్పచెప్పుతూ టెండర్లు పిలవడానికి నిరసిస్తూ మున్సిపల్ కార్మికుల చేస్తున్న సమ్మె పదవ రోజుకు చేరుకుంది. దీనిలో భాగంగా నెల్లూరు సిటీ స్వతంత్ర పార్క్ నుండి మున్సిపల్ కార్మికులు గాంధీ బొమ్మ సెంటర్ వరకు భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. గాంధీ బొమ్మ ఎదుట మోకాళ్లపై బైఠాయించి, మా కడుపులు కొట్టొద్దు.. మా పనులను కాంట్రాక్టర్లకు అప్ప చెప్పొద్దు.. అని పెద్ద ఎత్తున నినాదాలు చెబుతూ నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూని యన్ నెల్లూరు నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు నెల్లూరు రూరల్ ఉపాధ్యక్షులు కొండా ప్రసాద్‌లు మాట్లాడుతూ.. ప్రభుత్వం జీతాలు పెంచిన ఇంకా సమ్మె కొనసాగుతుందని, అనేక మంది సందేహాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. మంచినీటి సరఫరాలో పని చేస్తున్న కొంత మంది కార్మికులకు మాత్రమే రూ.3 వేల జీతాలు పెంచడం జరిగిందని, జీతాల కోసం ప్రస్తుతం సమ్మె చేయడం లేదన్నారు. అనేక సంవత్సరాల నుండి నెల్లూరు నగర పాలక సంస్థలో అన్ని విభాగాలలో చాలీచాలని జీతా లతో పనిచేస్తూ ప్రజలకు సౌకర్యాలు అందించడంలో కార్మికులు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఏదో ఒక రోజు పర్మినెంట్ అయ్యి తమకు మంచి రోజులు వస్తాయని ఆలోచనతో చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న కార్మికుల పనులను కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు ప్రభుత్వం టెండర్లు పిలవడంతో ఉన్న ఉపాధి, పని భద్రత కోల్పోతున్న పరిస్థితులలో విధిలేక నిరవధిక సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందన్నారు. ఈ విషయమై నెల్లూరు నగరపాలక సంస్థ అధికారులకు, మంత్రికి తెలియజేయగా కార్మికుల పనులను కాంట్రా క్టర్లకు అప్పజెప్పడం ప్రభుత్వ విధానమని తెలిపారన్నారు. ఉన్న హక్కులు తీసివేయడం, పని భద్రత లేకపోవడం, కాంట్రాక్టర్ల జేబులు నింపి కార్మికుల కడుపు కొట్టడం లాంటి విధానాలు ఉపసంహరించుకోవాలని మంత్రిని కోరామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన విధానం కావడం వల్ల నేను చేసేది ఏమీ లేదని మంత్రి నారాయణ తెలిపారన్నారు. కార్మికుల కడుపులు కొట్టి కాంట్రాక్టర్ల జేబులు నింపే విధానాలు కూటమి ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు ప్రజలు, ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతుని అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కామాక్షమ్మ, సుజాతమ్మ, చంద్రమ్మ, భాగ్యమ్మ, కొండమ్మ, వజ్రమ్మ, భారతి, లోకేష్, మనోజ్, శివ, మట్టిపాటి శ్రీనివాసులు, బాలు, ముని, మోహన్‌బాబు, షబ్బీర్, తాళ్లూరి రమేష్, ఆర్ఎం సునీల్‌కుమార్, సురేంద్ర పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు.. అనధికార లేఔట్లను గుర్తించండి : కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో అనధికార, అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని వార్డ్ సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ కార్యదర్శులను కమిషనర్ వైఓ నందన్ ఆదేశించారు. వారాంతపు సమీక్షలో భాగంగా కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క వార్డు ప్లానింగ్ కార్యదర్శి తమ సచివాలయాల పరిదిలోని మాస్టర్ డేటా ప్లాన్‌ను తమ పని చేసిన కాలంలో భద్రపరచాలని సూచించారు. అక్రమ నిర్మాణాలను, అనుమతులు లేని నిర్మాణాలను గుర్తించి పీఓ, సీఓ నోటీసులు జారీ చేసి నిర్దేశించిన సమయానికి నిర్మాణ పనులు ఆపకపోతే చార్జిషీట్ దాఖలు చేయాలని సూచించారు. సమావేశంలో సీపీ హిమబిందు, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, ఏసీపీ వేణు, టీపీఓ సతీష్, టీపీబీఓలు, వార్డ్‌ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రికార్డు సృష్టించిన ప్రధాని నరేంద్ర మోడీ

- చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించిన నాయకుడు
- బీజేపీ జిల్లా నేత చిలక ప్రవీణ్ కుమార్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** దేశ రాజకీయ చరిత్రలో మరో కీలక మైలురాయిని ప్రధాని నరేంద్ర మోడీ అధిగమించారు. స్వతంత్ర భారతంలో అత్యధిక కాలం ప్రధాన మంత్రిగా కొనసాగిన ఇందిరా గాంధీ 4077 రోజుల రికార్డును మోదీ 4078 రోజుల పాటు అధిగమించి చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నేత చిలక ప్రవీణ్ కుమార్ స్పందిస్తూ.. భారత రాజకీయ చరిత్రలో గౌరవనీయమైన ఘట్టం ఇదని, అభివృద్ధి, పారదర్శక పాలన, దేశ భద్రత, అంతర్జాతీయ స్థాయిలో భారత స్థానం బలపడేలా చేసిన నాయకత్వం మోడీదన్నారు. ఇది కేవలం ఒక సంఖ్య కాదు, ఇది ప్రజల నమ్మకం, ఆదరణకు నిదర్శనం అన్నారు. ప్రధాని మోదీ దీర్ఘకాలిక సేవలో దేశం అన్ని రంగాలలో ముందుకు దూసుకెళ్తోందని, ఇందిరా గాంధి సృష్టించిన రికార్డును మించడమంటే ఒక చరిత్రాత్మక ఘట్టం అన్నారు. మనమందరం గర్వపడాల్సిన సందర్భం ఇదని పేర్కొన్నారు.

# పాలకులకు హామీలు గుర్తు చేయాలా ?

*(మొదటి పేజీ తరువాయి)*

చేయాల్సిన పరిస్థితి వచ్చిందని, ఇంతకన్నా దౌర్భాగ్యం ఏమందున్నారు. నియోజవర్గ ప్రజలు ఆశీస్సులతో ధైర్యంగా నిలబడ్డామని, కార్యకర్తలకు రుణపడి ఉన్నామన్నారు. రాష్ట్రంలో అరెస్టులు, అక్రమ కేసులు, రాజకీయ కుట్రలు, కుతంత్రాలు ఎక్కువగా ఉన్నాయని, లా అండ్ ఆర్డర్ ఏమైందన్నారు. హామీలు అమలు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు కాకాణి పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులు ఎవరైనా సరే.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే.. ఊరుకునే సమస్య లేదని, కార్యకర్తల కోసం అవసరమైతే జైలుకు వెళ్లేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నామని, ముందు తనను అరెస్ట్ చేయాలని కాకాణి పూజిత సవాల్ చేశారు. ఎన్నికల్లో బాండ్లు పేరుతో కొత్త మోసం చేశారని విమర్శించారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై పెట్టిన కేసులు ఒక్క కేసు అయినా సక్రమంగా ఉందా.. అంటూ నిలదీశారు. టిడిపి పరిపాలనలో అరెస్టుల తప్ప ఇంకేముందన్నారు. ప్రజా క్షేత్రంలో గెలుస్తామన్నారు. ప్రజలు వాస్తవాలు గ్రహించాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు విశ్వమోహన్ రెడ్డి, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, ఎంపీపీ సుగుణ, ఎంపిటిసి సభ్యులు నవీద్ బాషా, సర్పంచులు దువ్వూరు హారిక రెడ్డి, ప్రతాప్, కృష్ణవేణి, మాజీ సర్పంచ్లు కట్టా సుబ్రహ్మణ్యం, పల్లం రెడ్డి జనార్ధన్ రెడ్డి, నాయకులు దువ్వూరు కోదండరామిరెడ్డి, పాముల శ్రీనివాసులు, సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, దేవారెడ్డి అశోక్ రెడ్డి, షేక్ మస్తాన్, షేక్ జమీల్, బషీర్, సురేష్, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భువనేశ్వరి దేవి ఆలయంలో శ్రావణమాస శోభ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం మూలాపేటలోని శ్రీ భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం మొదటి శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి పుష్పాలంకరణ చేశారు. దేవస్థానంలో రాత్రి 7 గంటలకు శ్రీస్వామి అమ్మ వార్లకు పల్లకి సేవ, ఉంజల్ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఉభయకర్తలుగా ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతిరెడ్డి వ్యవహరించారని కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

# ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు అభినందన సన్మానం



సైదాపురం, మేజర్‌న్యూస్ : సైదాపురం మండలంలోని ఊటుకూరు పంచాయతీ పరిధిలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఊటుకూరు సైదాపురం మండలం నందు ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయులు ఎస్‌విఎస్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి నందు ప్రథమ స్థానం సాధించిన పి.వెన్నెలకు 5000 రూపాయలు ద్వితీయ స్థానం సాధించిన వి.నవదీప్‌కు 1116లు తృతీయ స్థానం సాధించిన దమ్ము లావణ్యకు 516 రూపాయలు నగదు పరిషత్తోషికముతో పాటు మెమెం టోలు బహుకరించడం జరిగింది అదేవిధంగా ప్రథమ స్థానం సాధించిన వెన్నెలకు బదిలీపై వెళ్లిన గణిత ఉపాధ్యాయులు పి.వెంకటేశ్వర్లు 3000 రూపాయలు బోక్రించడం జరిగింది అలాగే పాఠశాలలో 500మార్కులపైన సాధించిన నలుగురు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు 500 రూపాయలు చెప్పిన బహుకరించడం జరిగింది. అలాగే ఇటీవల బదిలీలు పదోన్నతులపై వెళ్లిన కె.వెంకరెడ్డి పి.కిషోర్ కుమార్ రెడ్డి, పి.వెంకటేశ్వర్లు కే.అశ్విని కుమార్, బి.సులోచన, ఉప్పు శశికళని సత్కరించడం జరిగింది. అలాగే సచివాలయం నుండి బదిలీపై వెళ్లిన వారిని కూడా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు గ్రామ సర్పంచ్ ఎస్.పెంచలయ్య గ్రామ పెద్దలు పి.దశయ్య నాయుడు హైకోర్టు లాయర్ టివి నారాయణరావు ఉప సర్పంచ్ గౌతం శ్రవణ్ పంచాయతీ సెక్రెటరీ రాఘవేంద్రరావు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



అనంతసాగరం, మేజర్‌న్యూస్ : మండలంలోని సోమశిల ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు 1984-85, 1985-86 పూర్వ విద్యార్థులు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా 557 మార్కులు ప్రథమ స్థానంలో సాధించిన విద్యార్థి ఎస్కే బాబుకు 9000 నగదు 555 మార్కులు ద్వితీయ స్థానంలో సాధించిన విద్యార్థి ముక్కు రాజేష్ కు 5000 రూపాయలు, తృతీయ స్థానంలో 550 మార్కులు సాధించిన నాగు పోగు మల్లెం కొండయ్యకు 3000 రూపాయలు 550 మార్కులు సాధించిన ఎస్‌డీ తబసం విద్యార్థికి సీఐ శ్రీరామ్ తల్లి జ్ఞాపకార్థం 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు, విద్య కమిటీ చైర్మన్ గుండు రాధ వైస్ చైర్మన్ పర్చూరు సంపూర్ణ, సోమశిల మాజీ ఎంపీటీసీ సభ్యులు యోగు పెంచలయ్య పూర్వ విద్యార్థులు అమర సురేష్, నవీన్‌కుమార్, కొప్పాల నరసింహులు, విద్యా కమిటీ కోఆప్షన్ సభ్యులు గుండు మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భవిష్యత్ సవాళ్లను ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవాలి : డీఎస్పీ




నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ : విద్యార్థులు మహిళా సంరక్షణ చట్టాలు, మానవ అక్రమ రవాణా, సైబర్ క్రైమ్ వంటి ప్రత్యేక చట్టాలపై అవగాహన కలిగి ఉండి భవిష్యత్తులో రాబోయే సవాళ్లను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొనేందుకు సిద్ధం గా ఉండాలని మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి కే .సిహెచ్ .రామారావు తెలిపారు. నెల్లూరు జిల్లా ఎస్పీ శ్రీ జి.కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లోని ఓవెల్ జూనియర్ కాలేజీ నందు శుక్రవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు సమాజంలో మహిళలు, యువతులు, విద్యార్థినీలు ఎదుర్కొంటున్న భౌతిక, లైంగిక దాడులు, ఫోక్సో యాక్ట్ ,శక్తి యాప్, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, డయల్ 112 అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సమాజంలో మహిళలు బాల బాలికల సంరక్షణే ధ్యేయంగా పోలీసు శాఖ పనిచేస్తుందని, ఎవరైనా మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే విధంగా, అగౌరవంగా, అమర్యాదగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ సీఐలు టీ.వీ సుబ్బారావు, సి.హెచ్. కృష్ణారెడ్డి, ఏహెచ్టియు ఏఎస్ఐ వై.శ్రీహరి, డీ.సతీష్, శక్తి టీం ఇంచార్జ్ ఏఎస్ఐ వై.వి.రమణయ్య, ఓవెల్ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ ఆర్.వేణు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దబ్బీపురంలో పొలం విషయమై ఘర్షణ



మహిళపై జనసేన నాయకుడు దాడి

అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ : ఏఎస్ పేట మండలం పెద్దఅబ్బీపురం గ్రామంలో పొలం దారి విషయంలో ఘర్షణ జరిగింది ఈ ఘర్షణలో గ్రామానికి చెందిన ఊస అనసూయమ్మ, అనే మహిళపై, ఊస సాయినాథ్ లపై అదే గ్రామానికి చెందిన జనసేన పార్టీ గ్రామ నాయకుడు ఊస వెంకటరావు దౌర్జన్యంగా దాడి చేసి గాయపరిచిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. బాధితులు పోలీసుల వివరాల మేరకు పెద్దబ్బీపురం గ్రామంలో అనసూయమ్మ, వెంకట్రావుల మధ్య పొలంలో దారి వ్యవహారంలో ఇటీవల గొడవ జరిగింది. శుక్రవారం అనసూయమ్మకు చెందిన పొలంలో నుండి వెంకట్రావు జెసిబితో దారి చేస్తుండగా ప్రశ్నించిన అనసూయమ్మ, సాయినాథ్ లను వెంకట్రావు మరో నలుగురు ఊస వెంకటేశ్వర్లు, ఊస వెంకటస్వామి, ఊస మోహన్, ఆలూరు వెంకటేశ్వర్లు కర్రలతో తమ పై దాడి చేసి గాయపరిచినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ ఏ.సైదులు నిందితులను కోర్టుకు హాజరుపరచనున్నట్లు తెలిపారు. దాడి చేసిన ఐదుగురిలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని మరో ఇద్దరు పరారీలో ఉన్నారని త్వరలో అదుపులోకి తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. జనసేన పార్టీ పెద్దబ్బీపురం గ్రామ నాయకుడు వెంకట్రావు ఆ పార్టీ అండతో గ్రామంలో తరచు గొడవలు చేస్తూ ఉంటాడని తనను ఎవరూ ఏమీ చేయలేరంటూ గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తూ ఉంటాడని బాధితులు అనసూయమ్మ, సాయినాథ్‌లు తెలిపారు

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సందర్శన



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్ దీపిక సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వం నూతనంగా అమలు చేసిన స్లాట్ విధానికి సంబంధించి సాం కేతికపరంగా ఏమైనా సమస్యలు ఉన్నాయా. లేదా అని తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయంలో ప్రజలకు స్లాట్ విధానంలో దస్తావేజుల తయారీ సంబంధించి పబ్లిక్ డేటా ఎంట్రీపై అవగాహన కల్పించి సమ స్యలను అడిగి తెలుసుకుని నివృతి చేశారు. అనంతరం కార్యాలయ రికా ర్డులు పరిశీలించి తగు సూచనలు, సలహాలు అంజేశారు. ఈ కార్య క్రమంలో సబ్ రిజిస్ట్రార్ మెల్కిరోషన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకునే భక్తులు సాంప్రదాయ దుస్తులను ధరించాలి

బోగోలు, మేజర్‌న్యూస్ : కొండ బిట్రగుంట ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తులు సాంప్రదాయ దుస్తులలో రావాలని మన సాంప్రదాయాలను పద్ధతులను ప్రతి ఒక్కరూ పాటించాలని ఉద్దేశంతో ఆలయ నిర్వహణాధికారి ఆలయ చైర్మన్ ధర్మకర్త మండలి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రకటనలో ఈవో ఆరవ రాధాకృష్ణ తెలిపారు. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులను పొందాలని కోరారు.

## టీడీపీ పరిపాలనలో సంక్షేమం, అభివృద్ధి



ముత్తుకూరు, మేజర్‌న్యూస్ : టిడిపి హయాంలోనే సంక్షేమ అభివృద్ధి జరిగిందని తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ అన్నారు. శుక్రవారం బ్రహ్మ దేవి గ్రామపంచాయతీ కోమటి గుంట గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన ఎన్నికల హామీల గురించి వివరించారు. కార్యక్రమంలో నాయకులు అంకయ్య, శ్రీనివాసులు, ప్రసాదు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : మండలంలోని పలు ఆలయాల్లో శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా మహిళా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని గండిపాళెం, అప్పసముద్రం, చవటపల్లి, క ద్రపల్లి, ఉదయిరి పట్టణంలోని శివాలయం, సంతానలక్ష్మి తదితర ఆలయాలకు మహిళలు ఉదయాన్నే చేరుకుని పసుపు, కుంకుమ, గాజులు, కాయకర్పూరం, నైవేద్యాలు సమర్పించి అర్చనలు చేయించుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు.

# సౌత్ మోపూర్‌లో రెవెన్యూ సదస్సు కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ సమస్యలు లేని నియోజకవర్గంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో రెవెన్యూ సమస్యలకు పరిష్కార మార్గం చూపడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రజలు ఏవైనా సమస్యలకు ఈ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో అధికారులకు తెలియజేస్తే వెంటనే పరిష్కార మార్గం ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాసర్, మండల సర్వేయర్ రామ్ కుమార్, రిసర్వే డి.టి. మాధవి, సీనియర్ టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, కో క్లస్టర్ ఇంచార్జ్ రాపూరు శేఖర్, రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ నెంబర్ అల్లాబక్షు, కనుపూర్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ తుళ్లూరు రామయ్య, సౌత్ మోపూర్ గ్రామ టిడిపి అధ్యక్షుడు అన్నం సుధాకర్ గౌడ్, నాయకులు మన్నవరం భాస్కర్, బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు పముజుల సురేష్, వీఆర్వో శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# పొట్టే పాలెంలోని కలుజు వద్ద సీపీఎం నాయకులు ధర్నా



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టేపాళెం, ములుముడి గ్రామాలలో కలుజులపై బ్రిడ్జిలు వెంటనే నిర్మించాలని కోరుతూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పొట్టే పాలెం లోని కలుజు వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా సెక్రెటేరియట్ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పొట్టే పాలెం కలుజు వద్ద నెల్లూరు చెరువులోనీ నీళ్లు పెన్నా నదిలోకి కలుజు పైన వేగంగా ప్రవహిస్తున్నందువల్ల వాహనాలలో ప్రయాణించే ప్రయాణికులు పడిపోయి అనేక మందికి కాళ్లు చేతులు విరిగి ఆసుపత్రుల పాలయ్యారని, సెల్ ఫోన్లు వాహనాలు కొట్టకపోవడం జరిగిందని రాబోయేది వర్షాకాలం కనుక యుద్ధ ప్రాతిపదికన పోట్టే పాలెం ములుమూడి కలుజులపై బ్రిడ్జిలునిర్మించాలని కోరారు. గతంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పొట్టేపాలెం కలుజుపై అసెంబ్లీలో మాట్లాడినప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు కాబట్టి వెంటనే బ్రిడ్జి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్దన్ సిపిఎం సీనియర్ నాయకులు పొట్టి పాలెం చంద్రమౌళి, సిపిఎం బుచ్చి మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు నెల్లూరు మండల నాయకులు ముత్యాల నాగయ్య ఎడవల్లి రమణయ్య అట్లా అనిల్ పాదర్తి మస్తానయ్య వచూరు ప్రభాకర్, శ్రీపతి వెంకయ్య శ్రీపతి దయాకర్, పోతంశెట్టి శ్రీనివాసులు బిళ్ళ రఘురామయ్య యువ న్యాయవాదులు జి.సుధీర్, పచ్చ కిరణ్, పాదర్తి నారాయణ, విరువురు వెంకటరమణయ్య పి.మనోహర్ ఎన్వి రమణయ్య ముత్యాల ఆదయ్య, పి.దయాకర్ పాదర్తి చిరంజీవి, పసల వెంకటరమణయ్య శ్రీపతి వెంకట శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వాహనాల్లో బ్యాటరీలను దొంగలించిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని పాత మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో నిలిపి ఉన్న చెత్త తోలే వాహనాలకు ఉన్న బ్యాటరీలను ఫిబ్రవరి 3న గుర్తు తెలియని దొంగలు దోచుకుని వెళ్లారు. చుట్టుపక్కల అంతట ఎక్కడ కనిపించినట్లు తెలుసుకున్న నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం సూపరిండెంట్ ఆఫ్ ఇంజినీర్ మూడవ నగర సంతపేట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ ఆదేశాలతో అదనపు ఎస్పీ సిహెచ్ సౌజన్య మరియు డిఎస్పి పి.సింధు ప్రియా పరిరక్షణలో సంతపేట సీఐ జి దశరథ రామారావు వారి సిబ్బంది దర్యాప్తు భాగంలో ముద్దాయిలు షేక్ రఫీ (38) రంగనాయకులపేట, దాసరి అప్పారావు (38) అల్లిపురం గా గుర్తించి ముద్దాయిల ఆచూకీ తెలుసుకొని గురువారం అరెస్ట్ చేసి వారి దగ్గర నుంచి 81,000/-రూ విలువచేసే 17 మోటార్లను స్వాధీనం చేసుకొని ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం శుక్రవారం కోర్టుకు పంపినట్లు సంతపేట సీఐ జి దశరథ రామారావు తెలియజేశారు. చాకచక్యంగా వ్యవహరించి కేసును చేదించిన సంతపేట పోలీసులు సీఐ దశరథ రామారావు, ఎస్సై సుల్తాన్ బాషా, మరియు వారి సిబ్బంది సుబ్బారావు, లావణ్య కుమార్, సురేంద్ర, గోపి, అల్లాబక్షులను జిల్లా ఎస్పీ వారిని అభినందించారు.

# ముత్తైదువులచే సామూహిక లక్ష కుంకుమార్చన



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వెలసి ఉన్న ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో మొదటి శ్రావణ శుక్రవారం పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం దేవస్థానం నందు ముత్తైదువులుచే సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించుట జరిగినది. దేవస్థానం అలంకార మండపం నందు శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేసి ఆలయ అర్చకులు, వేద పండితులు లక్ష కుంకుమార్చన కార్యక్రమం అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి భక్తులు సౌకర్యార్థం త్రాగునీరు, ఉచిత ప్రసాదములు, క్యూ లైన్, ఉచిత అన్నదానం తదితర ఏర్పాట్లు పర్యవేక్షించారు. శుక్రవారం సందర్భముగా ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకము సాయంత్రం శ్రీ కామాక్షితాయి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో శ్రీవార్లను దర్శించుకున్నారు.

# గాయపడిన మహిళ మృతి

**కలువాయి, మేజర్‌న్యూస్ :** కలవాయి మండలం తోపుగుంట సమీపమున గురువారం ఆటో అదుపుతప్పి బోల్తా పడి తలకు బలమైన గాయమైన వెంకటరెడ్డిపల్లికు చెందిన విభూది పుల్లమ్మ చికిత్స పొందుతూ శుక్రవారం నెల్లూరు ప్రవేట్ హాస్పిటల్‌లో మృతి చెందింది. 108 మరమ్మత్తులకు గురికావడం, స్థానిక పిహెచ్‌సికి తీసుకుపోయిన అక్కడ సరైన సమయానికి వైద్యం అందకపోవడం నెల్లూరు ప్రవైట్ హాస్పిటల్‌కి వెళ్లే లోపల తలకు తగిలిన గాయం వల్ల అధిక రక్త స్రావం వల్ల విభూది పుల్లమ్మ చనిపోయిందని సరైన సమయానికి వైద్యం అంది ఉంటే బ్రతికి ఉండేదని పుల్లమ్మ బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఈనెల 30న కౌన్సిల్ సమావేశం



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశం ఈనెల 30వ తేదీ ఉదయం 10:30 గంటలకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో మేయర్ స్రవంతి జయవర్ధన్ అధ్యక్షుతన జరగనుంది. నగర పాలక సంస్థలో కౌన్సిల్ సమావేశానికి సంబంధించి ఇప్పటికే అజెండాలో 111 అంశాలు చేర్చడం జరిగింది. ఇంకా కొన్ని అంశాలు అజెండాలో చేర్చే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే అధికారులు 30వ తేదీ జరిగే కౌన్సిల్ సమావేశంపై ఏర్పాట్లు చేస్తున్నారు. నగరపాలక సంస్థ పరిధిలో 54 డివిజన్‌లో ఉండగా వాటికి సంబంధించి పలు సమస్యలపై సభ్యులు సమావేశంలో చర్చించనున్నారు.

# శ్రావణమాసం.. ఆదిలక్ష్మి అమ్మవారికి అభిషేకం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలంలోని నరసింహకొండ పై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం నందు శ్రావణమాసం మొదటి శుక్రవారం ఆదిలక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేకం మరియు సాయంత్రం పల్లకి సేవ గిరి ప్రదక్షిణ కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యములు మధ్య వైబవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దేవరపాలెం గ్రామస్తులు వేమిరెడ్డి సతీష్ రెడ్డి, శ్వేత కుటుంబ సభ్యులు వ్యవహరించగా ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి,అర్చక సిబ్బంది, భక్తులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# రేవు గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

- ఈ ఏడాది మొత్తం 191 మందికి నగదు బహుమతులు
- వివరాలు వెల్లడించిన తోట ప్రభాకర్ గౌడ్, కోసూరు రాజశేఖర్ గౌడ్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం గౌడ సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఆదివారం ప్రతిభా పురస్కారాలు అందిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు తోట ప్రభాకర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరు రాజశేఖర్ గౌడ్‌లు తెలిపారు. నెల్లూరు నగరంలోని సుజాతమ్మ కాలనీలో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ట్రస్ట్ వ్యవస్థాపకులు కోసూరు గోవిందయ్య గౌడ్ ఆశీస్సులతో గత 15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. 450 మార్కుల కన్నా ఎక్కువ సాధించిన 191 మంది విద్యార్థులకు ఈ ఏడాది ప్రతి పురస్కారాలు అందిస్తున్నట్లు ప్రకటించారు. ప్రోత్సాహక బహుమతిగా ఐదువేల నగదు తోపాటు క్యాలిక్యులేటర్ విద్యాసామాగ్రి అందిస్తున్నట్లు తెలిపారు. గౌడ సంఘీయులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నడవడి ముత్యం గౌడ్, ఉప్పాల రాము కృష్ణయ్య గౌడ్, రావుల రంగయ్య గౌడ్, దద్దోలు రామచంద్రయ్య గౌడ్, తాతా సుబ్బారావు, నిమ్మల మల్లి ఖార్జున్ గౌడ్, పంది పెంచలయ్య, మారుబోయిన జనార, నిమ్మల సుబ్బయ్య, పాతపాటి సుబ్బా నాయుడు, తాళ్ల రాజా గౌడ్ వెంపులూరు శ్రీనివాసులు గౌడ్, కోసూరు చిన్న గోవిందు, ఏర్పూరు దశయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ప్రాపర్టీ టాక్స్ మ్యుటేషన్ విధానంపై అవగాహన కల్పించండి

## కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ, స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలు సంయుక్తంగా చేపట్టిన నూతన మార్గ దర్శకాలలో 'ఆటో ప్రాపర్టీ టాక్స్ మ్యుటేషన్' విధానంపై ప్రజలకు అవగాహన కల్పించి, పన్నుల చెల్లింపు ప్రక్రియను సరళీకృతం చేయాలని రెవెన్యూ విభాగం అధికారులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. ఆటో ప్రాపర్టీ టాక్స్ మ్యుటేషన్ విధానంపై రెవెన్యూ విభాగం అధికారులు, ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు శిక్షణ తరగతులను కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు. శిక్షణలో నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్, జిల్లా రిజిస్ట్రార్ బాల ఆంజనేయులు, సబ్ రిజిస్ట్రార్లు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమం అనంతరం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ఆస్తి రిజిస్ట్రేషన్ జరిగే సమయంలోనే ఆస్తికి సంబంధించిన అసెస్మెంట్ నెంబర్ బదలాయింపుదారులకు టైటిల్ ట్రాన్స్ఫర్ జరిగేలా నూతన విధానం ద్వారా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని తెలిపారు. నూతన విధానం ద్వారా టైటిల్ ట్రాన్స్ఫర్ కోసం ప్రజలు మున్సిపల్ కార్యాలయాలు, సచివాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆస్తి రిజిస్ట్రేషన్ జరిగే సమయంలోనే యజమాని పేరు మున్సిపల్ రికార్డులలో ఆటోమేటిగ్గా మార్పు జరుగుతుందని కమిషనర్, జిల్లా రిజిస్ట్రార్ లు తెలియజేశారు. శిక్షణ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సబ్ రిజిస్ట్రార్లు సుమలత, భానుమతి, ప్రవీణ, సింహాద్రి, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వార్డ్ సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వానాకాలం వచ్చిందోచ్.. తస్మాత్ జాగ్రత్త

## ప్రభుత్వ హోమియోవైద్యులు డాక్టర్ కరుణాకర్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తొలిచినుకు పడగానె అందరు ఆనందించె సమయము ఏందుకంటె ఏండవేడిమి తగ్గి చల్లదనం వచ్చెసింది కాబట్టి కాని తగుజాగ్రత్తలు తీసుకోక పోతే మాత్రం చాల ఇబ్బంది పడతారని అంటున్నారు డా కరుణాకర్ ఆయన ఏమన్నారు అంటె వర్షాలవల్ల చాలరకాల వ్యాధులు ముఖ్యముగా జలుబు, దగ్గు, జ్వరాలు, కీళ్లవాత నోప్పులు ఆస్థమా చర్మవ్యాధులు, డయోరియా లాంటి ఏన్నో రకాల వ్యాధులు వచ్చె అవకాశముంది అంతె కాకుండా ఉన్నవారికి కూడ వ్యాధి లక్షణాలు ఏక్కువ అయ్యె అవకాశముందన్నారు. దీనికి కారణం వర్షాల వల్ల నీరు కలుషితమౌవ్వడం, చల్లవాతవరణం వల్ల వైరస్ బాక్టీరియాలు వృద్ధిచెందడం. ఇంకా అన్నిరకాల అలర్జీలు కూడ ఏక్కువవడము జరుగుతుంది శ్వాసకోసవ్యాధులు ఉన్నవారు ఐతె ఇంకా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. తీసుకోవల్సిన జాగ్రత్తలు.. వర్షంలో తడవరాదు, ఒకవెళ తడిచిన త్వరగా తడిబట్టలు వదలి పోడి బట్టలు దరించాలి ,వేడి వేడి తాజ ఆహారపదార్దాలు తీసుకోనవలెను, స్కూలుకు వెల్లె పిల్లలు ,వృత్తిరీత్యా బయటకు వెళ్లేవాల్లు గోడుగు లెదా తడవకుండా ఉండెలా రక్షణగా వాడవలెను ఇంటి చూట్టురా మురికినీరు నిలువలు లెకుండా చూసుకోవలెను ఒకవేళ ఉన్నట్లైతె బ్లిచింగ్ లెదా ఏదేని క్రిమినాశిక రసాయనాలను పిచికారి చెయ్యవలెను వీలైతె కాచి వడపోసిన నీటిని తాగవలెను, వీలైనంతవరకు ఏక్కువ నీటిని తాగవలెను చాలామంది మూత్రం వస్తుందని తక్కువనీటిని తాగుతారు అది తప్పు దానివల్ల మూత్రము ఇన్ ఫెక్షన్ లు వచ్చె అవకాశాలు ఏక్కువ వాహానాలు నడిపె వారుకూడ తగుజాగ్రత్తలు అనగ తక్కువ వేగముతో నడపవలెను వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడె డ్రైవింగ్ చెయ్యవలెను లేదంటె యాక్సిడెంట్స్ అయ్యె అవకాశాలు ఏక్కువ ఏలక్ట్రిక్ వైరుల దగ్గర జాగ్రత్తగా ఉండవలెను రోడ్డుపై నడిచెటప్పుడు గుంతలతో జాగ్రత్తవహించవలెను ఈ జగ్రత్తలు పాటిస్తె అందరు సంతొషంగా ఆరోగ్యముగా ఉంటారన్నారు. ఇంకా ఈ చలికాలంలో వచ్చె ఆన్నీ రకాల వ్యాధులకు ముఖ్యముగా శ్వాసకోస మరియు చర్మవాధులకె కాకుండా వైరల్ జ్వరాలు డెంగ్యుకి సీజనల్ వ్యాధులకు హోమియోపతిలో మంచి చికిత్స ఉందన్నారు. వర్షంలో తడవడం వల్ల వచ్చె అన్నివ్యాధులు హోమియోపతిమందులతో శాశ్వతముగా తొలిగించబడతాయి అని తెలిపారు.

# చికెన్ సెంటర్‌ను ప్రారంభించిన వేమిరెడ్డి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని 54వ డివిజన్ వెంకటేశ్వరపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన షేక్ చాన్ బాషా చికెన్ షాప్‌ను శుక్రవారం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశుభ్రమైన వాతావరణంలో ఇక్కడి వినియోగదారులకు చికెన్ షాప్ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని, నగర నలుమూలల ఇటువంటి షాపులను మరిన్ని ఏర్పాటు చేయాలని వేమిరెడ్డి ఆకాంక్షించారు. తన సొంత కాళ్ళ మీద నిలబడుతూ నలుగురికి ఉపాధి కల్పించడం మంచి పరిణామం అని ఆ దిశగా వారిని స్థానిక ప్రజలు భోజన ప్రియులు ఆదరించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వేమిరెడ్డి పేర్కొన్నారు. అందరికీ అందుబాటు ధరలలో నాణ్యమైన చికెన్‌ను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు షాప్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఖో ఖో క్రీడా మైదానం ప్రారంభోత్సవం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం, నరసాపురంలోని యం విఆర్ఆర్ ఉన్నత పాఠశాలలో 15వేలుతో నూతన ఖో ఖో క్రీడా మైదానంను నెల్లూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి యస్ వెంకటేశ్వర నాయక్ ముఖ్యఅతిధులుగా విచ్చేసి పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయులు ముజీర్‌చే 15వేలు వెచ్చించి అందంగా రూపుదిద్దిన ఖో ఖో క్రీడా మైదానంను ప్రారంభించారు. 6వ తరగతి విద్యార్థులను పరిచయం చేసుకొని వారి క్రీడను తిలకించి విద్యార్థులను అభినందనలు తెలియజేసి అలాగే విద్యార్థులకు మంచి క్రీడా నైపుణ్యం నేర్పించి వారి భవిష్యత్‌కు బాటలు వేస్తూ వారి నైపుణ్యంను వెలికితిస్తూ సొంతం డబ్బులతో క్రీడా ప్రాంగణంను ఏర్పాటు చేసినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు ముజీర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్‌ని కలిసిన ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వర రావుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు ఆర్డీఓను సన్మానించిన ఎమ్మార్పీఎస్



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా రెవిన్యూ డివిజన్ అధికారిణి నాగసంతోష్ అనూషని ఎమ్మార్పీఎస్ నాయకులు చిడదల శ్రీనివాస్ మాదిగ శుక్రవారం కలిసి ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాదిగ మాట్లాడుతూ.. తక్కువ సమయంలోనే మంచి పేరు తెచ్చుకున్న అధికారిణిగా ఆర్డీఓని అభినందిస్తున్నామన్నారు. సమస్య ఏదైనా సరే గుర్తుపెట్టుకుని, సమస్యను పరిష్కారం చేసే అధికారిణిగా మన జిల్లాకు రావటం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అలాగే మా డివిజన్లో చాలా సమస్యలు పరిష్కారం చేశారని, కొంతవరకు పెండింగ్ సమస్యలు కూడా క్లియర్ చేసారన్నారు. అటువంటి అధికారిణి మనకు రావడం మన జిల్లాకే చాలా సంతోషకరమైన విషయం. ఇంకా పేద ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆర్డీఓ మాట ఇవ్వటం జరిగిందన్నారు. ఆర్డీఓ మరెన్నో ఉన్నతమైన స్థానలలో ఉండి అందరికి న్యాయం చేయాలని తెలిపారు.

# వైభవంగా శ్రీ గురప్ప స్వామి వారి వార్షికోత్సవం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నడుమూరు నందు వేంచేసియున్న శ్రీ గురప్పస్వామి నాగవరపు అమ్మ అంకాలమ్మ అమ్మవార్ల వార్షికోత్సవ వేడుకలు గురవారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అర్చకులు పి శివశంకర శర్మ ఈ కార్యక్రమాలను వైభవంగా నిర్వహిం చారు. ఉదయాన్నే స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేకంగా అభిషేక కార్యక్రమాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. స్వామివారిని అమ్మవార్లను సర్వాంగ సుందరంగా సుగంధ పుష్ప పరిమళ మాలలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరి కాయ కర్పూరం చెల్లించి తమ మొక్కులు చెల్లించుకు న్నారు. మధ్యాహ్నం గొప్ప అన్నదాన కార్యక్రమం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి స్వామివారి కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి పునీతులు అయ్యారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు.

# తహసిల్దార్ కార్యలయం వద్ద వీఆర్ఏల నిరసన



**కలువాయి, మేజర్ న్యూస్ :** కలవాయి మండలం తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్‌లు రాష్ట్ర వీఆర్ఏల అసోసియేషన్ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు వీఆర్ఏలు తెలిపారు. జీతాలు పెంచాలని, విఆర్ఓ లుగా ప్రమోషన్‌లు కల్పించాలని మండల విఆర్ఏ అసోసియేషన్ అధ్యక్షుడు చెంచయ్య తెలిపాడు. తదుపరి తమ సమస్యలతో కూడిన వినతపత్రాన్ని తాసిల్దార్ శ్యాంసుందర్‌కు అందజేశారు. సోమవారం నాడు కలెక్టరేట్ ఎదుట జిల్లా స్థాయి విఆర్ఎల అందరూ ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు.

# విజయవాడ ఆర్టీసీడిపో తరలింపుకు ఆత్మకూరులో నిరసన

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విజయవాడలో ఆర్టీసీ డిపోస్థలంలో బహుళజాతి సంస్థ లూలూ షాపింగ్‌మాల్ ఏర్పాటుకుగాను డిపోను ఇతర ప్రాంతానికి తరలించేనిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆత్మకూరులో గురువారం ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు,కార్మికులు డిపోగ్యారేజి ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. నాయకులు మాట్లాడుతూ విజయవాడలోని గవర్నర్‌పేట-2డిపో, పాతబస్టాండు స్థలాలను బహుళజాతిసంస్థ లూలూ షాపింగ్‌కాంప్లెక్స్‌కు ఇచ్చేలా ప్రతిపాదనలు చేశారన్నారు. ఈప్రతిపాదనలను విరమించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వ వితధానాలఅమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రవేటీకరణ చర్యల్లో భాగంగా ఎంతో విలువైన భూములను ప్రయాణీకుల అవసరాలను విస్మరించి ప్రవేటువ్యక్తులకు కట్టబెట్టే చర్యలను తమ యూనియన్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ షాపింగ్‌మాల్ మరోచోట ఏర్పాటుచేసుకునేలా స్థలాలు కేటాయించాలని, ఆర్టీసీ స్థలాలు యధావిధిగా కొనసాగించాలని వారు కోరారు. ఏడేళ్ళ క్రితం గవర్నర్‌పేట-2డిపో, పాతబస్టాండు స్థలాలను విజయవాడ నగర సుందరీకరణ పేరుతో తరలించే ప్రతిపాదనలు చేశారని, తమ యూనియన్ ఇతర యూనియన్లతో కలిసి ఉమ్మడిగా త్రిప్పికొట్టామన్నారు. విధ్యాధరపురంలో ఉన్న ఆర్టీసీకిచెందిన ఐదెకరాల స్థలం ఇండోఅమెరికన్ ఆసుపత్రికి కట్టబెట్టాలని ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. గన్నవరం ట్రైనింగ్‌కాలేజి వద్ద ఉన్న 36ఎకరాల భూమిని భవనాలను హెచ్‌సిఎల్ కంపెనీకి ధారాదత్తం చేశారన్నారు. తాజాగా గవర్నర్‌పేట-2డిపో, పాతబస్టాండు ప్రాంతాల్లో దాదాపు100కోట్ల రూపాయల విలువైన భూమిని బహుళజాతికంపెనీకి కారుచైకగా కట్టబెట్టి డిపోను శివార్లలోని గొల్లపూడికి తరలించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. తిరుపతిలో కూడా ఆర్టీసీ బస్టాండును శివార్లకు తరలించి ఆస్థలాల్లో బహుళఅంతస్థుల భవనాలు నిర్మించి ప్రవేటీకరణ చేయబోతున్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే విజయవాడలో ఆర్టీసీ స్థలాలను, డిపోను యధావిధిగా కొనసాగించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో గౌరవాధ్యక్షుడు షేక్ మహ్మదాలీ, రీజనల్‌బాధ్యులు నరశింహులు, కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సుందరయ్య, పెంచలయ్య, జాయింట్‌సెక్రటరి దిలీప్‌కుమార్, నాయకులు సుధాకర్‌రెడ్డి, బాలకృష్ణ, శ్రీనయ్య, జమీర్, బాబు, రవి,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు పరచాలి : న్యాయవాదులు

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణం అమల్లోకి తేవాలన్న డిమాండ్‌తో సహా లాయర్ల మరణాంతరం సంక్షేమ నిధి కింద వారికి ప్రస్తుతం ఇస్తున్న ఆరు లక్షల పైకాన్ని పది లక్షలకు పెంచాలన్న అంశంతో సహా పలు డిమాండ్లు తీర్చాలంటూ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం జిల్లా కోర్టు ముంగిట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఇండియన్ అసోసియేషన్ లాయర్స్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు వేనాటి చంద్రశేఖర్ రెడ్డి, ఐఏఎల్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, సీనియర్ న్యాయవాది అరిగెల నాగేంద్ర సాయి, జిల్లా జనరల్ సెక్రెటరీ సీనియర్ న్యాయవాది ఎం.బ్రహ్మం నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను తక్షణం ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అరిగెల నాగేంద్ర సాయి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం అని అధికారంలోకి రాకముందు న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి అనేక ఆశలు చూపించారని ప్రస్తుతం న్యాయవాదులకు రావలసిన స్టై ఫండ్ కూడా ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని కూటమి ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. అనేక సమస్యలు న్యాయవాదులను చుట్టుముడుతున్నాయని వృత్తిలో భద్రత కరువైందని మౌలిక వసతులు ఏ రాష్ట్రంలోనూ కోర్టు ప్రాంగణాలలో అందడం లేదని




ఆయన పేర్కొన్నారు. మహిళా న్యాయవాదులకు ప్రత్యేక వసతి సౌకర్యం కల్పించాలని ఆయన పేర్కొన్నారు అలాగే రాష్ట్రంలోని అన్ని కోర్టులలో న్యాయమూర్తుల కొరత న్యాయ శాఖ సిబ్బంది కొరత ఉందని యుద్ధ ప్రాతిపదికపై ఈ సమస్యలను తీర్చాలని సాయి సూచించారు ఈ ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి అయ్యప్ప రెడ్డి అధిక సంఖ్యలో సీనియర్ జూనియర్ న్యాయవాదులు పలు న్యాయవాద సంఘాల ముఖ్యులు పాల్గొన్నారు. న్యాయవాదుల సమస్యలను తక్షణం ప్రభుత్వం పరిష్కరించాలని వారు నినాదాలు చేశారు.

# బాబు బ్రాండ్‌తో రాష్ట్రానికి పెట్టుబడులు

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ.. ఆనందంగా మాట్లాడారు. సాంకేతిక సమస్యల వల్ల పథకాలు అందని లబ్ధిదారులు, పథకాలు అందలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వాటిని సరి చేసుకుంటే సంక్షేమ పథకాలు అందుతాయని, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి, సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ.. వైసిపి నాయకులు రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్నారని, వీటిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పరిశ్రమల స్థాపించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో లక్ష కోట్లు పెట్టుబడులే లక్ష్యంగా పరిశ్రమలు స్థాపించి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే రూ.10 వేల లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. బాబు బ్రాండ్‌తోనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడిదారులకు ఆ బూసి మళ్లీ అధికారంలోకి రాదని, ముఖ్యమంత్రి చెప్తున్నారు అంటే పెట్టుబడుదారులు ఎంత భయపడ్డారో అర్థం చేసుకోవాలన్నారు. బటన్ నొక్కడం తప్పితే ఏ పని చేయని వైసీపీ ప్రభుత్వం, ఏమి చేయలేక రాష్ట్రంలో విద్వేషాలు రెచ్చగొడుతున్నారని తెలిపారు. గంజాయి, బంగాకు, ముఠాను పరామర్శించడానికి వెళ్లి, ఒకరిని పొట్టన పెట్టుకున్నారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పంచాయతీల అభివృద్ధికి కట్టుబడి నేరుగా పంచాయతీకి నిధులను అప్పగించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో, పంచాయతీ నిధులను పక్కదారి పట్టించారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో పాటు, అమరావతి నిర్మాణం, పరిశ్రమల స్థాపనకు, కృషి చేస్తుందని, ఇలాంటి ప్రభుత్వానికి అందరూ అండదండగా నిలవాలని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారని, దీనిని సహించని వైసిపి నాయకులు, రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తున్నారని తెలిపారు. ప్రజలు దీనిని తిప్పి కొట్టాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, మండల కన్వీనర్లు గూడ నరసారెడ్డి, సిహెచ్ బయన్న, బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, మధు మోహన్ రెడ్డి, పోలినేని చంద్రబాబు నాయుడు, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, సీనియర్ నాయకులు, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, గణపం సుదర్శన్ రెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, అంకెనపల్లి ఓబుల్ రెడ్డి, కోడూరు నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, కూనల వెంకటేశ్వర్లు, చీకుర్తి రవీంద్రబాబు, చల్ల శ్రీనివాసులు యాదవ్, పాములపాటి మాల్యాద్రి, పీవీ నాయుడు, గాలి రామ్మోహన్ నాయుడు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, కటకం ప్రసన్నకుమార్, బండారు సత్యనారాయణ, ముంతా శ్రీనివాసులు యాదవ్, నల్లి పోగు నరసింహులు, బొజ్జ నరసింహులు, మట్ల నాగయ్య, నల్లి పోగు రాజా, దాసరి అశోక్, పోలినేని రమేష్, వేలూరి వెంకటేశ్వర్లు, గోరంట్ల నరసింహ, గొడుగులూరి మాలకొండ రాయుడు, ఆంద్ర బాల గురువారెడ్డి, సంధి రెడ్డి నాగేశ్వరరావు, యారవ కిష్టయ్య, సర్పంచ్ సృజన, దాట్ల కృష్ణారెడ్డి, దాట్ల రమణారెడ్డి, బొల్లినేని వెంకట రామారావు, పూనూరు భాస్కర్ రెడ్డి, చింతా సుబ్బారెడ్డి, వర్తినేని వెంకటేశ్వర్లు, వేమూరి దొరస్వామి నాయుడు, టీవీ సుబ్బారావు, రాఘవరెడ్డి, కొండప నాయుడు, తాతయ్య, మాధవరావు, వెంకయ్య, పాముల సుబ్బరాయుడు, రావెళ్ల నాగేంద్ర, కామేపల్లి వెంకటరత్నం, వెంకటనారాయణ, డేగ మధుయాదవ్, నూతలపాటి జయలక్ష్మి, రామలక్ష్మణలు, ఆర్డీవో వంశీకృష్ణ, తహసిల్దార్ హమీద్, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, హౌసింగ్ పిడి వేణుగోపాల్, ఈఈ నారాయణరెడ్డి, ఎస్‌డి పిరాన్, కలిగిరి వెంకటనారాయణ, వింజమూరు ఎస్సై వీర ప్రతాప్, కలిగిరి ఎస్సై ఉమాశంకర్, వర్క్ఇన్‌స్పెక్టర్లు, పంచాయతీ కార్యదర్శి రామారావు, ఇతర తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## డివైడర్‌ను ఢీకొన్న లారీ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై నెల్లూరుపాళెం సమీపంలో శుక్రవారం తెల్లవారుఝామున ఒక లారీ డివైడర్‌ను ఢీకొట్టింది. లారీ డ్రైవర్ నిద్రమత్తులో ఉండగా ఈప్రమాదం జరిగిందని చెబుతున్నారు. లారీ ఢీకొనడంతో పెద్ద శబ్ధం వచ్చింది. లారీ ఆగిపోవడంతో పెనుప్రమాదం తప్పింది. లారీలో డ్రైవర్,క్లీనర్‌లకు ఎలాంటి గాయాలు కాలేదు. ఈ లారీ ఆగకుండా కాస్తాముందుకు వెళ్ళి ఉంటే పెనుప్రమాదం జరిగి ఉండేదని అక్కడి వారు తెలిపారు. కృష్ణపట్నంపోర్టు నుండి లారీ కర్నాటకలోని హొస్పేటకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈసంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని స్థానిక ఎస్‌ఐ షేక్ జిలానీ తెలిపారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి : డీఎస్పీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఆత్మకూరు డిఎస్‌పి కె.వేణుగోపాల్ సూచించారు. జిల్లా ఎస్‌పి ఆదేశాలమేరకు గురువారం ఆత్మకూరు పట్టణంలోని గాయత్రి ఆంగ్లమాధ్యమపాఠశాలలో సమాజంలో జరుగుతున్న అనైతిక కార్యకలాపాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానంగా విద్యార్థినిలపట్ల ఈవ్‌టీజింగ్, లైంగిక వేధింపులు తదితర అంశాల గురించి వివరించారు. సత్వర సహాయం పొందడం, చట్టపరంగా చర్యలు తదితర అంశాల గురించి డిఎస్‌పి వివరించి అవగాహన కల్పించారు. విద్యార్తినిలకు ఏదేని ఇబ్బంది, అసౌకర్యం కలిగినపుడు, ఈవ్‌టీజింగ్, ఇతరత్రా వేధింపులు కలిగిన సమయంలో వెంటనే అప్రమత్తమై సమీప పోలీసులకు సమాచారమివ్వాలని, అందుకు ప్రత్యేక యాప్‌కూడా ఉందని, వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా క్రమశిక్షణతో ఉంటూ శ్రద్ధాసక్తులతో అభ్యశించాలని వేణుగోపాల్ సూచించారు. సిఐ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థినిలు ఏదేని అనైతిక పరిణామాలు ఎదురైనపుడు స్వీయరక్షణకోసం అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు యాప్‌ద్వారా సమాచార మందించి సాయం పొందాలని కోరారు. శ్రద్ధాసక్తులతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కోటేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ పద్మప్రియ, సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు మూడు రోజుల పాటు ప్రకృతివ్యవసాయం శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పొదలకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శివ నాయక్ పేర్కొన్నారు. శిక్షణా కార్యక్రమంలో భాగంగా రెండోవ రోజు శుక్రవారం ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఆచరిస్తున్న పిఎండిఎస్, ఏటీఎం, నిమ్మ పంటలో ఏ గ్రేడ్ మోడల్స్, ప్రకృతి వనరుల విక్రయ కేంద్ర ఫీల్డ్ సందర్శన చేయడం జరిగింది. ఏడిఏ శివ నాయక్ ఆధ్వర్యంలో తూమాయి గ్రామంలో ప్రకృతి వ్యవసాయపై సిబ్బందికి జీవ ఉత్ప్రే రకాలు ఘనజీవామృతం, ద్రవ జీవామృతం మొదలుగు అంశాలపైన శిక్షణ ఇవ్వడం జరిగింది.

## ఏపీయుఎస్ సభ్యత్వ అభియాన్

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని సోమశిల, అనంతసాగరం, రేవూరు క్లస్టర్ పరిధిలోని శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతసాగరం మండల శాఖ ఆధ్వర్యంలోఅపుస్ సభ్యత్వ నమోదు జరిగినది. ఈ సందర్భంగా అపుస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లి బోయినవెంకయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలపై ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. ఉపాధ్యాయుల డిఏ, పిఆర్సి ప్రకటించాలని, ఎస్‌ఎస్‌సి స్పాట్ వాల్యూయేషన్ బత్యాలను విడుదల చేయాలని అన్నారు. ఉపాధ్యాయులకు బోధన సమయానికి అడ్డంకిగా మారిన యాప్స్ పనులు నుంచి విముక్తి కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవఅధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు ఆర్ వెంకటరమణారెడ్డి, ఎం.శ్రీనివాసులు, వేణుగోపాల్ రెడ్డి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రెడ్‌బుక్‌రాజ్యాంగమే తప్పా..

# అభివృద్ధి, సంక్షేమం లేదు : వైసీపీ నాయకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో రెడ్‌బుక్‌రాజ్యాంగం అమలు తప్ప అభివృద్ధి, సంక్షేమం లేవని ఆత్మకూరు రూరల్ మండలానికి చెందిన పలు వురు వైసిపి నాయకులు విమర్శించారు. శుక్రవారం ఆత్మకూరులోని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో క్యుఆర్‌కోడ్ పోస్లర్లను వారు విడుదల చేశారు. వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిల ఆదేశాల మేరకు వారు ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైసిపి పంచాయతీరాజ్ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు. అధికారంలోకి రాకముందు చంద్రబాబునాయుడు 143 హామీలను గుప్పించారన్నారు. ఆయన మాటలు విశ్వసించి ప్రజలు అధికారం అప్పగించారన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా సూపర్‌సిక్స్ హామీలను అమలుచేశామని వారు చెబుతుండడం హాస్యాస్పదంగా ఉంద న్నారు. కొందరు ముఖ్యమంత్రులు చేసిన మంచిపనులతో ప్రజలకు వారు తరచూ గుర్తుకొస్తుంటారన్నారు. అయితే చంద్రబాబుపాలన గుర్తుచేసు కుంటే అబద్దాలు, మోసపుమాటలు , అధికారంలోకివచ్చాక చేతులెత్తేయడం గుర్తుకొస్తాయన్నారు. గత జగనన్నపాలనలో అమలైన సంక్షేమపథకాలను తాను అమలుచేస్తానని చెప్పిన చంద్రబాబు ఆపథకాలకు మంగళం పాడారని వారు విమర్శించారు. మరోవైపు టిడిపి సీనియర్‌నాయకుడు మహిళలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలంటే రాష్ట్రాన్ని అమ్మేయాల్సిం దేననడం పట్ల ప్రజలు మండిపడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమటుచేయలేక చేతులెత్తేయడంతో ప్రజల ఆర్థికపరిస్థితి



తిరోగమనదిశలో ఉందన్నారు. అందరూ ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు. ప్రశ్నిస్తే తమ నాయకులపై అక్రమకేసులు, అక్రమ అరెస్టులు తప్ప చంద్రబాబునాయుడువలన ఏం జరిగిందని వారు ప్రశ్నించారు. ఈనెల 28వ తేదీన ఆత్మకూరులో మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమావేశం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు బొమ్మిరెడ్డి రవికుమార్‌తోపాటు సానా వేణుగోపాల్‌రెడ్డి, గడ్డం శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్‌లు బొలిగర్ల వెంకటేశ్వర్లు, మాలెపాటి సతీష్‌నాయుడు, నాయకులు కోనేపల్లి సుబ్బారెడ్డి, గిరినాయుడు, దాడి శ్రీనివాసులునాయుడు, హజరత్‌నాయుడు, తోడేటి అశోక్, పూర్ణచంద్రరావు, మస్తానయ్య, మాధవ, బుజ్జయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో బిఫోర్ ఆడిటింగ్ కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఏసికాలనీలోని సచివాలయంలో బిఫోర్ ఆడిటింగ్ కార్యక్రమం నిర్వహించగా మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్,కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డిలు పాల్గొన్నారు. దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు ఈకార్యక్రమం నిర్వహించగా ఆడిట్ గురించి వివరించారు. 17, 19, 20వార్డులకు సంబంధించి ఈ ఆడిట్ నిర్వహించారు. ఈసందర్భంగా వైస్‌చైర్మెన్ సర్దార్, కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాల గురించి వివరించారు. మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. అన్నివర్గాల సంక్షేమం, అన్ని ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా మంత్రి ఆనం అత్యంత శ్రద్ధతో దృష్టి సారించి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి వార్డు నాయకుడు, పట్టణ టిడిపి సాంస్కృతికవిభాగం అధ్యక్షుడు నాగులూరు చిన్నబ్బయ్య, వార్డు అధ్యక్షుడు జి.శ్రీనయ్య, ఉపాధ్యక్షురాలు ఎన్.పద్మ, యువనాయకుడు జి.కళ్యాణ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనుల పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి రాజమోహన్రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జరుగతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను శుక్రవారం ఏపీఈడబ్ల్యూఐడీసీ ఎస్ఈ శివకుమార్, ఈఈ కరీముల్లాఖాన్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం ఉష్మశ్రీ పథకంలో భాగంగా కళాశాలకు రూ.5 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. అందులో రూ.3.50 కోట్లతో తరగతి గదులు, రూ.75 ల క్షలతో తరగతి గదుల మరమ్మత్తు పనులు. రూ.75 లక్షలతో కళాశాలకు పర్నీచర్, ల్యాబ్ సౌకర్యం ఏర్పాటు చేయ డం జరుగు తుందన్నారు. భవన నిర్మాణ పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించేలా చర్యలు చేపడుతున్నామన్నార అనంతరం అధికారులు, గుత్తేదారులకు తగు సూచనలు. సలహాలు అందజేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** సీజనల్ వ్యాధుల పట్ల వైద్యఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గండి పాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు శిలకల్పన, వినీతలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పాత సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యఆరోగ్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కీటక జనిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమల నివారణతోపాటు పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బందికి కేటాయించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్వో శివకుమారి, హెచ్ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విడుదలకాని కొత్త రేషన్‌కార్డుల, పెన్షన్ల నోటిఫికేషన్

## వింతతుమహిళలకు విడుదలకానీ నగదు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నూతనంగా రేషన్‌కార్డులు, వివిద రకాల పెన్షన్లకు అర్హులైన వారు ప్రభుత్వ ఆదేశాలు, ఉత్తర్వులకోసం ఎదురు చూస్తున్నారు. దరఖాస్తులు చేసుకోవాలంటూ సోషల్‌మీడియాలో అప్పుడప్పుడూ కన్పిస్తుందేకానీ ఇంకా ప్రభుత్వం తగిన ఉత్తర్వులివ్వలేదు. అర్హతల నియమావళిని కూడా విడుదల చేయలేదు. గతంలో పెన్షన్‌పొందుతున్న వ్యక్తిమృతిచెందితే ఆయన భార్యకు పెన్షన్‌ఇచ్చేలా రెండునెలల క్రితం దరఖాస్తులు కోరగా అర్హులు దరఖాస్తులు చేయగా వారికి మంజూరులు లభించినా నేటికీ నగదు విడుదలకాలేదు. వారు నిరీక్షిస్తున్నరు. వివిద పెన్షన్లు, రేషన్‌కార్డులు, సంక్షేమ కార్యక్రమాల మంజూరులో అర్హులందరికీ న్యాయం చేయాలని, గతప్రభుత్వంలో ఉన్న నిబంధనలను సడలించాలని వివిద వర్గాల ప్రజలు కోరుతున్నారు. గత ప్రభుత్వ నిర్ణయాలు అమలు చేస్తే ఇబ్బందికరమని కొందరు, కొన్ని నిర్ణయాలు అమలుచేయకుంటే ఇబ్బందికరమని మరికొందరు అభిప్రాయపడ్డారు. 20సంవత్సరాలకు క్రితం ప్రభుత్వం డిఫారం పట్టాగా రైతులకు ఇచ్చిఉంటే అలాంటివారికి ఫ్రీహెూల్డ్ అంటూ వైసిపి ప్రభుత్వం పలువురు రైతులకు ఫ్రీహెూల్డ్ అంటూ సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ సర్టిఫికేట్ ద్వారా ఆ భూములను విక్రయించుకోవచ్చుని, రిజిస్టర్ చేసుకోవచ్చుని నిర్ణయించారు. దాదాపు రెండేళ్ళక్రితం ఈ సర్టిఫికేట్లు ఇవ్వడంతోపాటు ఆన్‌లైన్‌లో ఆయా పొలాలకు సంబంధించి 2003లో ఫ్రీహెూల్డ్ చేయబడిందని నమోదు చేశారు. కానీ తీరా చూస్తే ఈ నూతన ప్రభుత్వం ఫ్రీహెూల్డ్ అంశాన్ని పెండింగ్‌లో ఉంచింది. దాంతో ఆ సర్టిఫికేట్లు పొందిన రైతులు తీవ్ర నిరాశకుగురై ఆవేదన చెందుతున్నారు. తమకు 20సంవత్సరాలకు ముందు ఇచ్చిన డిఫారం పట్టాలు శాశ్వతపట్టాలుగా మారనున్నాయని సంబరపడ్డ రైతులు దిగాలు చెందిన ఉన్నారు. ప్రభుత్వం ఈవిషయమై పరిశీలించిన కొత్తగా ఇవ్వకున్నా ఇప్పటివరకు ఇచ్చిన ఫ్రీహెూల్డ్ అంటూ సర్టిఫికేట్లు ఇచ్చివారికి చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## పెన్షన్లకు గత ప్రభుత్వ నియమాలు పాటించవద్దు

వివిద రకాల పెన్షన్ల కొనసాగింపు, మంజూరుకు గత వైసిపి ప్రభుత్వ నియమాలు అమలుచేయవద్దని, చాలామంది తీవ్రంగా నష్టపోతారని అనేకమంది పెన్షనర్లు, పెన్షన్‌కు అర్హులైనవారు కోరుతున్నారు. గత ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువనున్న రైస్‌కార్డుదారులందరూ అర్హులు కాగా విద్యుత్ వినియోగం నెలకు 300యూనిట్లుకన్నా అధికంగా ఉందని, ఇంటికొలతలు అధికంగా ఉన్నాయని, నాలుగుచక్రాల వాహనాలున్నాయని, కుటుంబసభ్యులు ఆదాయపన్నులు చెల్లిస్తున్నారంటూ అనేకమందిని అనర్హులుగా చేసి పెన్షన్‌లు రద్దుచేశారు. అర్హులు నూతనంగా దరఖాస్తులు చేసుకునే అవకాశం లేకుండా చేశారు. దాంతో అందరూ లబోదిబో అంటూ తీవ్ర ఆవేదనకు గురికాగా పెన్షన్లను రద్దుచేసి పలువురికి వైసిపి ప్రభుత్వం అన్యాయం చేస్తుందంటూ తెలుగుదేశం నాయకులు గగ్గోలు పెట్టారు. కాగా రాష్ట్రంలో ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం అదే నియమాలను అమలుచేయనుందని, అనర్హులంటూ పలువరి పెన్షన్లకు ముప్పురానుందని, కొత్తగా పెన్షన్ల మంజూరుకు గత నిర్ణయాలు, నియమాలు పాటించనున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. గత నిర్ణయాలు అమలు ఉంటుందా లేదా, తాజా నిర్ణయాలా అనేది ప్రభుత్వం నుండి సచివాలయాకు ఇంకా ఎలాంటి ఆదేశాలు అందలేదంటున్నారు. ఏదేమైనా అర్హులకు నియమావళి అంటూ రైస్‌కార్డుదారులకు నూతన పెన్షన్లు మంజూరుకాకున్నా, ప్రస్తుతం ఉన్న పెన్షన్లు రద్దయినా అనేకమంది నష్టపోయేపరిస్థితి, ఆందోళనకుగురయ్యే పరిస్థితి, అలజడి చెలరేగే పరిస్థితి ఉంటుందని, ప్రభుత్వం పునరాలాలోచించి గతంలో తెలుగుదేశం అమలుచేసిన నియమావళినే ప్రాతిపదికన తీసుకోవాలని, వైసిపి నియమాలు అమలుచేయరాదని, సాధారణ,మద్య తరగతి కుటుంబాలవారు కూడా విద్యుత్ 300యూనిట్లకన్నా అధికారంగా వినియోగించుకునే పరిస్థితి ఉంటుందని, బిడ్డలు చదువుకుంటూ కనీస అవసరాలను వాడుకూటుంటారని, అలాంటివారిని గమనించాలని, ఆంక్షలపేరుతో పెన్షన్లు రద్దుచేయారాదని అనేకమంది కోరుతున్నారు.

## టిడ్కోగృహాలు మంజూరైనవారికి పట్టాలివ్వాలి

గతంలో తెలుగుదేశం ప్రభుత్వహయాంలో నిర్మించిన టిడ్కోగృహాల నిర్మాణాలను పూర్తిచేసి లాటరీ విధానంలో లబ్దిదారులకు కేటాయించారు. గత వైసిపి ప్రభుత్వం వాటిని గురించి పట్టించుకొనకుండా ఎన్నికలు సమీపించే పరిస్థితిలో మళ్ళీ గృహాలను కేటాయించారు. అయితే ఆత్మకూరులో చూస్తుంటే 1050 గృహాలు కాగా ఇప్పటివరకు ఏడెనిమిది వందలమంది అక్కడకు నివాసాలు మార్చుకున్నారు. గతంలో చెప్పిన విధంగా అక్కడ గుడి,చర్చి,మశీదు, పార్కు, స్కూలు, అంగన్‌వాడీ కేంద్రం తదితరాలను ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించారు. పార్కుకు సంబంధించి మెటీరియల్ కూడా అక్కడకు చేర్చారు. అనంతరం వచ్చిన వైసిపి ప్రభుత్వం వాటి గురించి ఆలోచించిన పాపానపోలేదు. కాగా కొన్ని గృహాలు ఖాళీలుండగా అర్హులు కొందరు దరఖాస్తు చేసుకున్నారు. విఆర్వో, కమీషనర్,ఆర్డీవోల అర్హులుగా ఆమోదించి ఫైనల్‌గా జాయింట్ కలెక్టర్‌కు ప్రాతిపాదించగా అక్కడ కూడా ఆమోదం పొంది గృహాలు మంజూరయ్యాయి. అయితే వారికి పట్టాలిచ్చే సమయానికి రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. పట్టాపుస్తకాలపై గత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫోటోలున్నాయని అధికారులు నిలిపివేశారు. ఈ ప్రభుత్వం ఆపాస్‌బుక్‌లను మార్చి లబ్దిదారులకు పట్టాలివ్వాలని కోరుతున్నారు. ఈవిషయమై ప్రభుత్వం సత్వర నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

# మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నాం

## మంత్రి కొలుసు పార్థసారథి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, ప్రజల ముందుకు ధైర్యంగా వెళుతున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. శుక్రవారం ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో 17వ డివిజన్ వడ్డిపాలెంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. రూ. 85 లక్షలతో సిమెంట్ రోడ్డు, బీటీ రోడ్డు, పైపులైన్, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు మంత్రి పార్థసారథి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఈ ఏడాది కాలంలో తమ ప్రభుత్వ హయాంలో 268 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తిచేసిన ఏకైక ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అని కొనియాడారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజలకు ఏం కావాలో తెలుసుకుని ఆ సమస్య పరిష్కారానికి శ్రీధర్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్య దక్షత, అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఎన్నికల హామీలో భాగంగా ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఒక్కొకటిగా అమలు చేస్తూ ముందుకు వెళుతుందన్నారు. అన్నా క్యాంటీన్లను ప్రారంభించి పేదల ఆకలిని తీరుస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో 68 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంచి అందిస్తున్నామన్నారు. ఉచితంగా దీపం గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్నట్లు చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు రికార్డు స్థాయిలో తల్లికి వందనం నిధులను తల్లుల ఖాతాలకు జమచేసి ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకున్నట్లు చెప్పారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం హామీలు అమలు చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయని, 10 లక్షల కోట్ల పెట్టుబడులు పరిశ్రమల ఏర్పాటుకు వచ్చినట్లు చెప్పారు. మన బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూ పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేదల సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ప్రజలకు చెప్పినవన్నీ చేసుకుంటూపోతున్నాం.. ఇంకా ఏంకావాలో అడిగి చేయబోతున్నామని మంత్రి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పార్థసారథి హాజరవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూరల్ నియోజకవర్గంలో శరవేగంగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. ఒక్క 17వ డివిజన్లోనే రూ. 3.60 కోట్ల తో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. పొట్టే పాలెం కలుజు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి 6 కోట్లు మంజూరు చేయించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి పార్థసారథిని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి నల్లప రెడ్డిపై ముగిసిన విచారణ

- 41 నోటీసు ఇచ్చి వదిలిపెట్టిన పోలీసులు
- మూడు గంటలకు పైగా విచారణ చేసిన పోలీసులు
- రూరల్ డిఎస్పీ ఆధ్వర్యంలో కొనసాగిన విచారణ
- 40 ప్రశ్నలను ప్రశ్నకుమారెడ్డిని అడిగినట్లుగా సమాచారం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డిపై అను చిత వ్యాఖ్యలు చేసినందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి నెల్లూరు రూరల్ డీఎస్పీ 41 నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే శుక్రవారం 41 నోటీసు ఆధారంగా రూరల్ డీస్పీ కార్యాలయానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసులు 40 ప్రశ్నలు అడిగినట్లు ప్రసన్న కుమార్‌రెడ్డి విలేఖలకు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజం అన్నారు. వీటిపై కేసులు పెట్టుకుంటూ పోతే కోర్టులు పట్టవుని చెప్పారు. పోలీసుల అడిగిన 40 ప్రశ్నలకు సమాధానం చెప్పినట్లు పేర్కొన్నారు తాను మాట్లాడిన మాటలపై వాళ్లు అపార్థం చేసుకున్నారు మొదట తన గురించి ప్రశాంత్ రెడ్డి పీజీ చేసానంటూ మాట్లాడారని తాను కూడా ఆమె పిహెచ్డి చేసిందని మాత్రమే చెప్పాను, వ్యక్తిగతంగా నేను మాట్లాడలేదని పేర్కొన్నారు. అంతేకాకుండా నవ్వారని అనిల్ కుమార్ యాదవ్ పై కేసులు పెట్టారు, ఇది హాస్యాస్పదం అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మేము అధికారంలోకి వస్తామని తెలిపారు. కేసులు పెట్టడం సాంప్రదాయం కాదని మాకు రెడ్ బుక్ రాజ్యాంగం అవసరం లేదని మా మైండ్ లోనే ఎవరెవరు ఏంటి అనేది గుర్తుపెట్టుకుని ఉన్నామని హెచ్చరించారు. తన ఇంటి పైన జరిగిన దాడి గురించి కోర్టులో కేసు వేశామని తాము పేర్లతో పాటు ఇచ్చిన ఆ కేసును రిజిస్టర్ చేయలేదని పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారంటూ కేసు నమోదు చేశారు. నెల్లూరు జిల్లా చరిత్రలో ఇళ్లపై దాడులు చేసే రాజకీయాలు ఎప్పుడు లేవన్నారు. ఆయనతోపాటు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరగా మురళి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు అనధికార లేఔట్లను గుర్తించండి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో అనధికార, అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని వార్డ్ సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ కార్యదర్శులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. వారాంతపు సమీక్షలో భాగంగా కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క వార్డు ప్లానింగ్ కార్యదర్శి తమ సచివాలయాల పరిధిలోని మాస్టర్ డేటా ప్లాన్‌ను తమ పని చేసిన కాలంలో భద్రపరచాలని సూచించారు. అక్రమ నిర్మాణాలను, అనుమతులు లేని నిర్మాణాలను గుర్తించి పిఓ, సిఓ నోటీసులు జారీ చేసి నిర్దేశించిన సమయానికి నిర్మాణ పనులు ఆపకపోతే చార్జిషీట్ దాఖలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిపి హిమబిందు, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, ఏసిపి వేణు, టిపివో సతీష్, టిపిబిఓలు, వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

# పరమేశ్వరి అమ్మవారి శ్రావణమాస వేడుకలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** మూలాపేటలో వెలసియున్న శ్రీ ఇరు కళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం అత్యంత వైభవంగా ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. శుక్ర వారం నిర్వహించిన సామూహిక కుంకుమార్చనకు భక్తులు బారీగా తరలి వచ్చారు. అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అలాగే అత్యంత ఘనంగా ఆగస్టు 8, 15న నిర్వహించే పుష్పయాగం కార్యక్రమం జరుగును అని భక్తులు అందరూ తప్పక రాగలరని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమం ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# పార్కులలో వసతులు కల్పించండి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** పట్టణ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ఆలోచనల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని పార్కులలో జిమ్ పరికరాలు, పచ్చదనం, పెయింటింగ్ తదితర మౌలిక వసతులను కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ వైఓ నందన్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ శుక్రవారం 52వ డివిజన్ రంగనాయకుల పేట పినాకిని పార్కును సందర్శించారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ.. అన్ని డివిజన్లలో పరిధిలో పార్కులను అభివృద్ధి చేసి పార్కులలో అవసరమైన ఆట వస్తువులు, క్రీడా పరికరాలు, వ్యాయామ సౌకర్యాలను, పాదచారుల ట్రాక్, పచ్చదనం, పెయింటింగ్, బెంచీలు తదితర మౌళిక సదుపాయాలను కల్పించి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం స్థానిక కుక్కలగుంటలోని నగరపాలక సంస్థ వెహికల్ షెడ్డును కమిషనర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం డీఈ రఘురాం, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.